క్లుప్తంగా

న్యాయ చైతన్య సదస్సులు



బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని కిసాన్‌నగర్, చిట్టాపూర్ గ్రామాల్లో బుధవారం జిల్లా న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ అడ్వైజర్లు మాట్లాడుతూ.. న్యాయం కోసం వకీళ్లను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వం వకీళ్లను పెడుతుందన్నారు. ఈ నెల 13న నిర్వహించే లోక్ అదాలత్‌ను వినియోగించు కోవాలన్నారు. లీగల్ అడ్వైజర్‌లు ప్రమోద్, శుభం, రజిత, సాదుల్లా పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

వేల్పూర్: మండల కేంద్రంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు, అధికారులు శంకుస్థాపన చేశారు. ఆర్మూర్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, వేల్పూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వీణ, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, నాయకులు మల్లేష్, నరేందర్, రాజేందర్, చరణ్, రమణ, మోహన్, గంగారెడ్డి, జంగన్న, కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం మార్కింగ్

బాల్కొండ: ముప్కాల్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అధికారులు బుధవారం మార్కింగ్ చేశారు. గత ఏడాది క్రితం భవన నిర్మాణం కోసం రూ.1.43 కోట్ల నిధులు మంజూరయ్యాయి. స్థలం ఇబ్బంది కారణంగా ఇన్నాళ్లు పనులు ప్రారంభించలేదు. ప్రస్తుతం స్థలం కొలిక్కి రావడంతో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ షరీఫ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో టీచర్స్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో బుధవారం ఆర్మూర్ డివిజన్ విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడిగా పడిగెల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా హైమద్, ప్రధాకార్యదర్శిగా రామచందర్, కోశాధికారిగా ఉమాకాంత్, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరిగా వివిరెడ్డిలు ఎన్నికైయారు. కార్యక్రమంలో రిటైర్ ఆర్టీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు ఆనందం, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజన్న, పోశెట్టి, 120మంది రిటైర్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం కృషిచేయాలని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ అన్నారు. ఆర్మూర్ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో బుధవారం టాఫిక్ నియమాలపై, షీ టీం బృందం సంయుక్తంగా అవగాహన కల్పించింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100 డయల్‌కు చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ నవీన్ యాదవ్ ట్రాఫిక్ ఎస్సై రఘపతి, షీ టీం సభ్యులు విష్ణు, స్వప్న, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తి వ్యాపారులు లైసెన్స్ తీసుకోవాలి



వర్ని: ప్రతి వ్యాపారస్తుడు వ్యాపారానికి సంబంధించిన వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని డీపీవో శ్రీనివాస్ సూచించారు. బుధవారం వర్నిలో దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి వృత్తి వ్యాపార లైసెన్స్‌పై అవగాహన కల్పించారు. పది రో జుల్లో వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ తీ సుకోవాలని లేకపోతే జరిమానాలు విధిస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో నాగరాజు, ఎంపీవో మారుతి, కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు సన్నాహాలు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ లో ఈ నెల 16,17,18 తేదీల్లో నిర్వహించనున్న గ్రామీణ స్థాయి అంతర పాఠశాలల క్రీడలకు సన్నాహాలు చేస్తున్నారు. ఆలూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో నరేందర్ ఆధ్వర్యంలో పీఈటీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖోతో పాటు అథ్లెటిక్స్‌లో పాల్గొననున్న జట్లను ఖరారు చేసి డ్రా తీశారు. సమావేశంలో పీఆర్టీయూ నాయకులు అశ్పాక్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్, పీడీలు సురేందర్, సుజాత, ప్రశాంత్, నిశాకర్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రత.. సంపద



ఆర్మూర్‌లో తడి పొడిచెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు (ఫైల్)

- మున్సిపాలిటీల్లో ముగిసిన 100 రోజుల ప్రణాళిక
- బల్దియాలకు పెరిగిన ఆదాయం

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక కారణంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆదాయం సమకూరింది. 100 రోజుల ప్రణాళికతో బల్దియాల్లో స్వచ్ఛతకు శ్రీకారం చుట్టారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత విషయంలో మున్సిపల్ కమిషనర్ రాజు ప్రత్యేక దృష్టి సారిస్తూ 36వార్డులలో అధికారులతో ప్రతిరోజు పర్యవేక్షించారు. దీంతో ప్రతిరోజు రెండు వార్డులలో మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తడి పొడిచెత్తపై, సీజనల్ వ్యాధులపై, ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు తదితర అంశాలను వివరించారు.

ఆర్మూర్ మున్సిపల్‌లో చేపట్టిన కార్యక్రమాలు

- పట్టణంలో పూర్తయిన కాలువల పూడికతీత పొడవు 171.11 కి.మీ.
- 335 నివాస ఆస్తులకు ఆస్తి పన్ను సవరించి వాణిజ్య వినియోగానికి మార్చారు. ఫలితంగా రూ.40.64 లక్షలు ఆదాయం పెరిగింది.
- వాణిజ్య లైసెన్సులు లేని వాణిజ్య, మిశ్రమ ఆస్తులను 95 గుర్తించారు. వాణిజ్య లైసెన్సులు జారీ చేయడంతో రూ.5.39 లక్షల ఆదాయం పెరిగింది.
- ఆన్‌లైన్‌లో నవీకరించబడిన కుళాయి కనెక్షన్ల సంఖ్య 7756
- కొత్తగా ఏర్పడిన స్వయం సహాయక సంఘాల సంఖ్య 7

బోధన్ బల్దియాలో..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ బల్దియా పరిధిలో 38 వార్డుల్లో 100 రోజుల ప్రణాళిక పనులు కొనసాగాయి.

బల్దియాలో చేపట్టిన పనుల వివరాలు

- పట్టణంలో పూర్తయిన కాలువల పూడికతీత పొడవు 375 కి.మీ.
- మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఐదు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు
- పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కల సంఖ్య 1,58,690
- వందరోజుల యాక్షన్ ప్లాన్ పరిధిలోకి వచ్చిన గృహాల సంఖ్య 21,904
- 186 మంది పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు రెండు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు
- వీధిలోని సాధారణ ఆసక్తి సమూహాల సంఖ్య 26 (విక్రేతలు)
- వీధి ఆహార ఉత్సవం మేళా మొత్తం ఆదాయం రూ. 46,160



బోధన్ మున్సిపాలిటీ

- పట్టణంలోని 94 నివాస ఆస్తులకు ఆస్తి పన్ను సవరించి, వాణిజ్య వినియోగానికి మార్చడంతో రూ. 2.03 లక్షల ఆదాయం బల్దియాకు సమకూరింది.
- 27 దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయడంతో సమకూరిన ఆదాయం రూ. లక్ష నాలుగు వేలు
- నూతనంగా ఆన్‌లైన్ చేసిన కుళాయిల సంఖ్య 550.

- నాటిన మొత్తం మొక్కల సంఖ్య 4150
- అమృత్ ప్రచారాల పరిధిలోకి వచ్చే గృహాలు 24, 405
- నిర్వహించిన ఆరోగ్య శిబిరాల సంఖ్య 2
- ఆరోగ్య శిబిరాల కింద పరీక్షించబడిన పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య 150
- స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రూ. 1700.61 లక్షలు.
- వీధిలోని సాధారణ ఆసక్తి సమూహాల సంఖ్య 15 (విక్రేతలు)
- వీధి ఆహార ఉత్సవం మేళా మొత్తం ఆదాయం రూ.78620.

మున్సిపల్ అభివృద్ధికి దోహదపడింది



వంద రోజుల ప్రణళిక కార్యచరణ మున్సిపల్ అభివృద్ధికి చాలా దోహదపడింది. పారిశుద్ధ్య పనులను సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించారు. మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, ఆదాయ మార్గాలకు పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి. – రాజు, మున్సిపల్ కమిషనర్,ఆర్మూర్

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈవో రాజా గంగారం అన్నారు. పట్టణంలోని బాలుర పాఠశాలలో బుధవారం 69వ ఆర్మూర్ (అర్బన్) మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా ఎంఈవో పాల్గొని క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు ముఖ్యమన్నా రు. మొత్తం 29 పాఠశాలల నుంచి క్రీడాకారు లు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాట కొనసాగనున్నాయి.ఈ కార్యక్రమంలో అర్బన్ అంతర పాఠశాల ఆర్గనైజన్ కన్వీనర్ లక్ష్మీనరసయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లేష్, వివిధ పాఠశాల హెచ్‌ఎంలు వనజ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పీఈటీ, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గణిత, సైన్స్ సబ్జెక్టులపై క్విజ్ పోటీలు



విద్యార్థినులకు జ్ఞాపిక అభినందిస్తున్న ఎంఈవో రాజిమంజూష

బోధన్: రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాలూర జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెక్టులపై క్విజ్ పోటీలు నిర్వహించారు.ఉపాధ్యాయులు శ్రీహరి రెడ్డి, కృష్ణారెడ్డి క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు.ఈ పోటీలో హున్సా మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ కే.సనీక్ష , ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ సహస్ర ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థినులకు ఎంఈవో రాజిమంజూష మెమెంటోలు అందించి అభినందించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్‌లో విద్యార్థుల ప్రతిభ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ క్విజ్, సెమినార్ నిర్వహించారు. సైన్స్ సెమినార్‌లో మోడల్ స్కూల్‌కు చెందిన మాన్వీ ప్రథమ స్థానం, కేజీబీవీ పాఠశాలకు చెందిన శ్రీనిధి ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే క్విజ్ పోటీల్లో మోడల్ స్కూల్‌కు చెందిన ఆఫియా నాజ్ ప్రథమ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఆయేషా ఫాతిమా ద్వితీయ స్థానం, ఇస్సాపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పూజశ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవో తెలిపారు. ఈ సందర్బంగా ఎంఈవో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అర్పిత, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

సుశిక్షితులైన పౌరులను అందించేది గురువులు



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తహసీల్దార్, ఎంఈవోలు

రెంజల్(బోధన్): సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని, విజ్ఞానాన్ని, విద్యను అందించి సుశిక్షితులైన పౌరులను దేశానికి అందించే గౌరవప్రదమైన వృత్తి సమాజంలో ఉపాధ్యాయులకే ఉందని వక్తలు పేర్కొన్నారు. రెంజల్‌లోని ఆదర్శ పాఠశాలలో బుధవారం మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంఈవో ఆంజనేయులు మాట్లాడారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం ఆదినారాయణ, గెజిటెడ్ హెచ్‌ఎంలు రేఖ, అశ్వర్, మండల ప్రతినిధులు తాహెర్, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే: సాయన్న, హరికృష్ణ, ఖాజా ఖలీలుద్దీన్, పురుషోత్తం, నాగమణి, లక్ష్మీ దేవమ్మ, నిఖత్ జబిన్, శబానాబేగం, నర్సింగ్‌రావ్, స్వప్నలు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని ఎంఈవో ఆంజనేయులు వివరించారు.

ఘనంగా ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి జన్మదిన వేడుక



ముప్కాల్‌లో పడిలేచిన మర్రి చెట్టు వద్ద పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

బాల్కొండ/కమ్మర్‌పల్లి: బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ముప్కాల్, బాల్కొండ మండల కేంద్రాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముప్కాల్‌లో పడి లేచిన మర్రిచెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాల్కొండ ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. అలాగే కమ్మర్‌పల్లి మండలం హసకొత్తూర్, చౌట్‌పల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్,నాయకులు ముస్కు భూమేశ్వర్, ముస్కు నర్సయ్య, మండల అధ్యక్షులు సంతోష్‌రెడ్డి, అంబటి నవీన్, ముత్యంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బద్దం రమేష్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి గణేష్, సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ఆర్మూర్‌లో ధోబీఘాట్ వద్ద ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రజక సంఘం సభ్యులు



డొంకేశ్వర్‌లో ఐలమ్మ చిత్రపటానికి..



ముప్కాల్ మండలకేంద్రంలో..



బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో..

సాక్షి, నెట్‌వర్క్ : చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటం, విగ్రహాలకు అధికారులు, ఆయా పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్మూర్‌లో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్మన్న స్వామి, రజక ఐక్య వేదిక జిల్లా యువజన కమిటీ అధ్యక్షుడు మీర శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శమన్నారు.బోధన్‌లో తెలంగాణ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సింగాడే పాండు, సంతోష్ కురుమ ప్రభుత్వాన్ని కోరారు. సాలూర మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.



రుద్రూర్‌లో ..



రెంజల్‌లో..



వేల్పూర్‌లో..

సేవతోనే గుర్తింపు



గుర్తింపు పత్రాలతో లయన్స్ క్లబ్ సభ్యులు

కమ్మర్‌పల్లి: సేవతోనే మనిషికి గుర్తింపు వస్తుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏ. అమరనాథ్ రావు అన్నారు. మంగళవారం రాత్రి కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పద్మశాలీ కళ్యాణ మండపంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవలు ఎల్లవేళల ఉంటాయన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 కంటి ఆస్పత్రిలు, 200 పాఠశాలలు, 200కు పైగా డయాలసిస్ కేంద్రాలు, 200కు పైగా డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సేవకు రూపం, సమయం ఉండదని, కేవలం సందర్భం మాత్రమే ఉంటుందని విశిష్ట అతిథిగా హాజరైన నిజామాబాద్ అడిషనల్ డీసీపీ గట్టు బస్వారెడ్డి అన్నారు.మారుమూల గ్రామంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు నాగారాజు, రాజన్న, కమ్మర్‌పల్లి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యశాల

డొంకేశ్వర్(ఆర్మూర్): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు మగ్గిడి చిన్నారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరిని పోటీలో నిలబెడితే బాగుంటుందో చర్చించారు. తర్వాత గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఇటీవల జిల్లా కార్యవర్గంలో ప్రధానకార్యదర్శిగా చోటు దక్కించుకున్న పోతుగంటి సురేందర్‌ను సన్మానించారు.పాల్కం వేణు, ఎనుగందుల సాగర్, ముత్యం, మహేందర్‌గౌడ్, శ్రీనివాస్, ముత్తెన్న, రాజేందర్, సంతోష్, మహేశ్ పాల్గొన్నారు.



సురేందర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

బాల్కొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పార్టీ మెండోరా మండల ఇన్‌చార్జి సంగెం అనిల్ అన్నారు. మెండోరాలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత అంశాలపై అవగాహన

బోధన్: జిల్లా మహిళా శిశు అభివృద్ధి శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఎడపల్లిలోని నయాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మహిళా సాధికారత అంశాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మహిళా సాధికారత కో–ఆర్డినేటర్ పిట్ల స్వప్న మాట్లాడారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మాక్లూర్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవని ఎన్ఎస్ఎస్ పోగ్రాం కోఆర్డినేటర్లు మాధవి, మమత అన్నారు. మండలంలోని అమ్రాద్, ముత్యంపల్లి గ్రామాల్లో నిజామాబాద్ ఉమెన్స్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం కొనసాగుతోంది. బుధవారం రెండు గ్రామాల్లో విద్యార్థులు వేర్వేరుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

సంక్షిప్తం

డొంకేశ్వర్ మండలానికి ఐదుగురు జీపీవోలు

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలానికి ఐదుగురు గ్రామ పాలనాధికారులు (జీపీవో) నియామకం అయ్యారు. వీరు తహసీల్దార్ కార్యాలయంలో రిపోర్టు చేశారు. రెండు నుంచి మూడు గ్రామాలను ఒక క్లస్టర్‌గా చేసి పోస్టింగ్ ఇచ్చారు. డొంకేశ్వర్‌కు కంచు గంగ నర్సయ్యను కేటాయించారు. మారంపల్లి క్లస్టర్‌లో తొండాకూర్, దత్తాపూర్ ఉండగా ఈ గ్రామాలకు అబ్బ రాముకు పోస్టింగ్ ఇచ్చారు. నూత్‌పల్లి క్లస్టర్‌లో గంగాసముందర్, గాదేపల్లి, చిన్నయానం ఉండగా ఈ గ్రామాలకు సుంకరి నాగభూషణం ఉన్నారు. అలాగే జీజీ నడ్కుడ క్లస్టర్ కింద అన్నారం, సిర్పూర్ ఉండగా ఈ గ్రామాలకు శివరాశి అరవింద్‌ను కేటాయించారు. నికాల్‌పూర్ క్లస్టర్‌లో కోమట్‌పల్లి ఉండగా ఈ రెండు గ్రామాలకు తలారి చిన్నరాజన్న జీపీవోగా పని చేయనున్నారు.

మాక్లూర్ మండలానికి 13 మంది..

మాక్లూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం జీపీవోలు గా 13 మంది ఉద్యోగులు బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు మండల కేంద్రానికి వెళ్లి తహసీల్దార్ శేఖర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీపీవోలు బి సాయినాథ్, కే గంగారాం, బద్దెన్న , మధుసూదన్, గంగారాం, నవనీత, గంగాధర్, అనురాధ, సృజన్, జీవన్, కిరణ్ ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మరోనేత రాజీనామా

నవీపేట: మాజీ వైస్ ఎంపీపీ మారినేని కృష్ణమోహన్ బీఆర్ఎస్ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫ్యాక్స్‌లో పంపించారు. కొన్ని రోజులుగా బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలకు విరక్తి చెంది క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

క్యాంపస్ సెలెక్షన్‌లో 10 మంది ఎంపిక

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఉషోదయ డిగ్రీ కళాశాలలో బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో టెలి ఫెర్మామెన్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో 10 విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఈ క్యాంపస్ సెలెక్షన్‌లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఈ, బీటెక్, బీబీఏ. బీబీఎమ్ ఉత్తీర్ణులైన విద్యార్థులు 60 మంది పాల్గొన్నారని, మూడు దఫాలుగా నిర్వహించిన ఇంటర్వ్యూలో 10 మంది విద్యార్థులను కంపెనీ ఎంపిక చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు.

బోధన్‌లో ఏబీవీపీ సభ్యత్వ నమోదు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని వివిధ జూనియర్ కళాశాలల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహించారు అనంతరం కళాశాలల్లో కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెయూ ఏబీవీపీ కార్యదర్శి సమీర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు సంజయ్, తెలంగాణ యూనివర్సిటీ ఉపాధ్యాక్షులు అక్షయ్, ప్రతినిధులు అజయ్, సంయుక్త, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మాక్లూర్: మండలంలోని కల్లెడి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు ఇచ్చినందుకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా గ్రామంలో డీసీసీ సెక్రెటరీ డేగ పోశెట్టి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా డేగ పోశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ. 30 లక్షలు, 60 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నాయకులు నీలగిరి శ్రీనివాస్, సిరికొండ మహేష్, కృష్ణ, బండారి రమేష్, యోహాన్, రవి, గంగారాం, బాల్‌రాజ్, గంగాధర్, శ్రీను, శివ, అర్వింద్, సంతోష్, సురేష్‌గౌడ్, నర్సారెడ్డి, లింగారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



రుద్రూర్: రుద్రూర్ ప్రాంతీయ వరి, చెరుకు పరిశోధన స్థానం నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్ ఈసా, అసోసియేట్ అధ్యక్షుడిగా మహమూద్ అలీ, ఉపాధ్యక్షుడిగా పి. పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎస్. సాయిలు, టెక్నికల్ సెక్రటరిగా సాయి శ్రేష్ట, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి ప్రవీణ్, కోశాధికారిగా అక్బర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, పి లలిత, ఎండీ బాబు, సుమలత, వహీద్, కృష్ణను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, నాన్ టీచింగ్ అసోసియేషన్ సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఎం దశరథ్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజు, జనరల్ సెక్రెటరీ జయరాం, పరమేష్, రవీందర్ రెడ్డి,నజీర్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. విద్యార్థులకు గాయాలు

నవీపేట : మండలంలోని ఫకీరాబాద్ శివారులోని బాసర రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. తెలిపారు. ఫకీరాబాద్ నుంచి నవీపేటకు పాఠశాలకు వెళ్తున్న ఆటో టైరు పంక్చర్ కావడంతో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. డ్రైవర్‌తో పాటు ఆటోలో ఉన్న 12 మంది విద్యార్థులకు స్వల్పంగా గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.